నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం । 24 । డిసెంబర్ । 2024 । పేజీలు : 18




ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని సూచించిన

# గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు

**ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి**

**అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**పాస్టర్లకు గౌరవ వేతనం అందించేందుకు కృషి: మంత్రి సీతక్క**

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 23 (మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించాలని సూచించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిల్లా కేంద్రంలో లీలా గార్డెన్లో క్రిస్మస్ పండగ ఉత్సవాలను నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాల వారికి సమాన హక్కులు కలిగి ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. దేశంలో ప్రపంచంలో విశ్వశాంతి కోసం ఏసుక్రీస్తు ప్రార్థనలు చేశారని, ఆయన ప్రార్థన ద్వారా శాంతి నెలకొందని తెలిపారు మిగతా 2లో..

జ్ఞాన సంపదకు నిలువెత్తు నిదర్శనం

# పివీ నరసింహారావు

యువత పివి చూపిన సన్మార్గంలో నడవాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో



# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



5 లో

# లగచర్ల రైతులకు బేడీలు వేస్తే ప్రజాపాలనా

54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే ఇది ప్రజా పాలనా

అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చిన కాంగ్రెస్ నేతలు

ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కేసులు

పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టులు

రేవంత్ రెడ్డి మాట మీద నిలబడితే సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

2 లో



# జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

అక్రమ రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర సభ్యుల ముఠా అరెస్ట్

రూ.40 లక్షల విలువచేసే 160 కిలోల గంజాయి స్వాధీనం

2 లో



గంజాయి తరలిస్తున్న షిఫ్ట్ కార్ సీజ్ చేసిన పోలీసులు

జిల్లా కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

## ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకు రూ.50 వేల విరాళం



గీసుగొండ డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య): జనవరి 8వ తేది నుంచి 11వ తేది వరకు గీసుగొండ హైస్కూల్ లో జరుగనున్న 57వ రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకు గీసుగొండ గ్రామానికి చెందిన స్వర్గీయ హోటల్ శాల రాములు మనవడు, ప్రముఖ సైంటిస్టులు, ఎన్నారై దంపతులు డాక్టర్ పసునూటి కళ్యాణ్ – స్వాతి దంపతులు రూ.50 వేల విరాళం పంపించగా సంబంధించిన చెక్ ను గీసుగొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గీసుగొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి,స్థానికులు రామా కుమారస్వామి,కర్ణకంటి రాంమూర్తి, వీరగొని అనీల్,వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీలు గోనెల సదానందం,సూర కుమారస్వామి పాల్గొన్నారు.

## అబాకస్ వేద గణిత పోటీల్లో ప్రొబెల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



గణపురం డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:పరకాలలో నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ వేద గణిత పోటీల్లో మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హై స్కూల్, విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వేద గణిత పోటీల్లో స్టార్ జూనియర్స్ లో ఎం అద్వైత్ సెకండ్ ప్రైస్ జూనియర్ లెవెల్ లో ఎస్.కె సమీనా థర్డ్ ప్రైస్ సీనియర్ లెవెల్ లో జి రాజేష్ థర్డ్ ప్రైస్ సాధించారు విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు ప్రిన్సిపాల్ ల్యాదల్ల ఎల్ కృష్ణ గౌడ్ కరస్పాండెంట్ పి శివశంకర్ గౌడ్ డైరెక్టర్స్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ జగన్ రెడ్డి టీచర్స్ ఎం సుష్మ ఎం స్వేచ్ఛారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధితుడికి చెక్ అందజేత



చిట్యాల, డిసెంబర్ 23 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన అల్లం సునీత, మాదాసు దేవేందర్ లు అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధి కోసం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ద్వారా దరఖాస్తు చేసుకోగా వారికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరైన చెక్కులను బాధితులకు అందజేసినట్లు అయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాజకొంరు, గంగాధర్ రవీందర్, గుర్రపు తిరుపతి, ఉయ్యాల రమేష్, గుర్రము నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువ చూపాలి

### క్రీడల్లో గెలుపోటములు సహజం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### విజేతలకు బహుమతులు ప్రధానం



గణపురం రూరల్, డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : యువత క్రీడల పై మక్కువ చూపాలని క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపు కోసం కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. సోమవారం గణపురం మండలం సీతారాంపూర్ లో వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ – 2 టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గెలు పొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. గెలవలేనన్న ఆశ లేనివాడు ఆటకు ముందే ఓడిపోతాడని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమారస్వామి యాదవ్ మాజీ ఎంపీపీ రామేశ్వరరావు సొసైటీ డైరెక్టర్ రామంచ చంద్రయ్య మారినేని ఉపేందర్ రావ్ సుంకరి సుధాకర్ రెడ్డి మామిడి సారయ్య క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విధానమును ఉపసంహరించుకోవాలి



చిట్యాల, డిసెంబర్ 23 మేజర్ న్యూస్: జాతీయ నూతన వ్యవసాయ మార్కెట్ విధానమును కేంద్ర ప్రభుత్వం ఉపసంహ రించుకొని, పంజాబ్ సరిహద్దులో రైతుల పోరాటంపై అణిచివేతను ఆపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం రైతులతో కలిసి చిట్యాల వ్యవసాయ మార్కెట్ లో నిరసన వ్యక్తం చేశారు..రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల కోసం ఏర్పాటుచేసిన 'చైతన్య సేద్యం' వార్షిక దశ సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే సేవ చేసేందుకు పూనుకుంటున్నదని విమర్శించారు. ఇప్పటికైనా రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని, గ్రేటర్ నోయిడాలో జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారు..నైన్ పాక రైతు సంఘం ఆధ్వ ర్యంలో ఆందోనలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ముదిగొండ నాగరాజు, సిరివెళ్ల రాజయ్య, సకినాల రాజకొమురు, విజేందర్, దొంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేకపోతే దేశానికి మెతుకు లేదు

### మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్23,మేజర్ న్యూస్(సూర్య):రైతు లేకపోతే దేశానికి మెతుకు లేదని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని అన్నారు. రైతు కష్టాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అతనిని ఆదుకోవాలని రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధరను కల్పిస్తూ సన్న వడ్లకు రు.500 లు బోనస్ అందిస్తుందన్నారు.అదేవిధంగా 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్నూకల ఐలయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్యతో మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి,మారపాక వసంత్,ఎండి అయోషాభేగం,వెజ్మాల రాంరెడ్డి, గోలి శ్రీనివాస్,పీఏసీస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య,చట్ల యాకయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్, మండల నాయకుడు ఇంద్రసేనా రెడ్డి,రైతులు,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి.ఎస్.యు.టి.ఎఫ్ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

గీసుగొండ డిసెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మొగిలిచర్ల,ధర్మారం జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో మహాసభల గోడపత్రికలను మండల టి.ఎస్.యు.టి.ఎఫ్ అధ్యక్షులు డి.శ్రీనివాసచారి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యా ర్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్థ శతాబ్దం పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటోందని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 తేదీలలో మూడు రోజులపాటు జరుగనున్నాయని తెలిపారు.ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతిష్టాత్మక వక్తలు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డి. సమ్మక్క ప్రధాన కార్యదర్శి బి. మల్సూర్ సీతారాములు, . దర్మారం,మొగిలిచర్ల పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### జిల్లాకలెక్టర్ డా సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత జీవితాలను,విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లాక లెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోనివీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయాశాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూగంజాయి,మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగాగంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్) మాధవ రావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వరంగల్,నర్సంపేట ఆర్డిఓలు,సత్యాపాల్ రెడ్డి, ఉమారాణి,డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్,ఏసిపిలు మామునూర్ తిరుపతి, సైదులు,కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై వెంటనే స్పందించాలి

### అదనపు జిల్లా కలెక్టర్ అశోక్

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి ప్రజలు అందచేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడం పై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 32 దరఖాస్తులను పరిష్కరానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించాలని, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 23 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/– లక్షలు.,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు –15,89,506/– లక్షలు, మొత్తం 1,11,51,366/– రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు.



యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ,ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఎ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ప్లాస్టిక్ వాడకం పై ప్రజలలో అవగాహన కల్పించాలి**

**అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి**

**కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి**

**దిశా సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క**

**ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్**




ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 23 (మేజర్ న్యూస్): జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క, భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, ఎంపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీరాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియుజికేవై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్బిఎంజీ), ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన, తదితర పథకాల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు విశ్వాసం కల్పించే విధంగా విహరించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది రోగులకు విశ్వాసం కల్పించే విధంగా వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి ప్రాణం ముఖ్యమని వ్యాధుల కారణంగా ఏ ఒక్కరి ప్రాణం పోవద్దని అన్నారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి పలు సంస్థల సహకారం తీసుకోవడంతో పాటు సియస్ఆర్ నిధులను వినియోగిస్తున్నామని, రానున్న విద్యా సంవత్సరం లో ఉత్తీర్ణత శాతం పెంచి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానం పై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇటీవల లక్నవరంలో మూడవ దీవిని ప్రారంభించామని వివరించారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో పాటు అడవులను రక్షించు కోవడమే ధ్యేయంగా ఆయా శాఖ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం చేయడం వల్ల ప్రాణాలు పోతాయని, చెట్లను నాటడం వలన ప్రాణాలు నిలుస్తాయని ప్రతి ఒక్కరు చెట్లను కాపాడి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. జిల్లాలో ఎమ్మారై పరీక్ష కేంద్రం ఉన్నప్పటికీ ఏజెన్సీ మండలాలైన వాజేడు, వెంకటాపురం మండలాల్లో మరో ఎమ్మారై పరీక్షా కేంద్రాన్ని నెలకొల్పడానికి కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 90 శాతం మంది పేదలు ఉన్నారని ఎమ్మారై పరీక్ష చేసుకోవాలంటే ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సరు వ్యాధి నిర్ధారణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల 5 లక్షల రూపాయలు ఏజెన్సీ ప్రాంతాలకు అందిస్తున్నదని, అదే తరహాలో మన జిల్లాకు నిధులు తెప్పించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్ధం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ క్రింద వంద పనిదినాలు పుర్తి చేసిన వారికి ఉన్నతి క్రింద శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించి జిల్లా లక్ష్యాన్ని సాధించడం పై అధికారులను అభినందించారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఉద్దేశంతో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని, తన భద్రాచలం నియోజకవర్గం లోనే 80 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. జిల్లాలో కొత్త అభివృద్ధి కార్యక్రమాల పనులను త్వరితగతిగా ప్రారంభించాలని, ఎన్నడు లేని విధంగా విద్యపై ప్రభుత్వం అభినంద నిధులు కేటాయించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి మంత్రి సీతక్క చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు . ఈ సందర్భంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా అన్ని మాడ్యూల్స్ లను పూర్తిచేయాలని





ఆదేశించారు. మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తృత ప్రచారం చేపట్టాలని, అదే విధంగా ఇన్ కమ్, క్యాస్ట్, ఈబీసీ, మ్యారేజ్, తదితర ధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలన్నారు.ఈ నెలాఖరులో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఏఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## వేగవంతం గా ప్రజా విజ్ఞప్తులకు పరిష్కారం చూపండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య): వేగవంతం గా ప్రజా విజ్ఞప్తులకు పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జి డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్15,హెల్త్ సానిటేషన్ 05,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)06,టౌన్ ప్లానింగ్5,మంచినీటి సరఫరా 01ల నుండి మొత్తం 78 దరఖాస్తు లు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి,హెచ్ ఓ రమేష్,బయాలజిస్ట్ మాధవ రెడ్డి,డి ఎఫ్ ఓ శంకర్ లింగం,ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్,ఎం హెచ్ ఓ డా.రాజేష్,పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**మంత్రి కొండా సురేఖ**

**లేబర్ కాలనీ చర్చి అభివృద్ధి కొరకు ప్రభుత్వం మంజూరు**

**చేసిన కోటి రూపాయల చెక్కు అందజేత**

**క్రైస్తవుల సంక్షేమం కొరకు ఎప్పటికీ తన సహకారం ఉంటుంది**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,పాస్టర్ల లతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని



యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు.ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మంచి మార్గంలో నడవాలి, సేవా



భావంతో మెలగాలని చెప్పిన క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు.అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు.ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు.క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు.దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు,మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు.క్రైస్తవ



సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు.ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతో పాటు మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవసేవయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలను అధికారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్,పల్లం పద్మ, భోగి సువర్ణ,బైరబోయిన ఉమ, సురేష్ జోషి,చింతాకుల అనిల్ కుమార్,పోశాల పద్మ,కావేటి కవిత, మరుపల్ల రవి,బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత,రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు,వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి,పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప2 తో సమాజానికి ఏం సందేశమిస్తున్నారు..?

**నేర ప్రవృత్తి పెంచే చిత్రాలకు అవార్డులిస్తే ఎలా**

**సంధ్య థియేటర్ ఘటనపై**

**బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయం**

**పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్క**

ములుగు రూరల్, డిసెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య) : నేర ప్రవృత్తిని పెంచాలేలా ఉన్న పుష్ప 2 సినిమాతో సమాజానికి ఏం సందేశమిచ్చారని మంత్రి సీతక్క ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లోపాల్గొన్న మంత్రి పుష్ప2 సినిమా, అల్లు అర్జున్ వివాదంపై మీడియాతో మాట్లాడారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ హత్యలు చేసే వ్యక్తిని హీరోగా, వాటిని అరికట్టాలని చూసే పోలీసులను విలన్ లుగా చూపిస్తూ సినిమాలు నిర్మిస్తే సమాజం వాటిని ఏవిధంగా స్వీకరించాలని మంత్రి అన్నారు. సినిమాలు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, సినిమాలు వినోదాన్ని అందిస్తూ దేశభక్తి, సామాజిక బాధ్యతలు, సమాజ సేవలాంటి సన్మార్గంలో నడిచే విధంగా ఉండాలని, కానీ క్రూరత్వంతో హత్యలు చేస్తూ దొంగలను, ద్రోహులను హీరోలుగా చూపించడం వల్ల ఇది సమాజంపై చెడు ప్రభావం చూపదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజలుకూడా ఇలాంటి సినిమాల పట్ల ఆసక్తి చూపకూడదని, సందేశాత్మక చిత్రాలు తీస్తేనే ప్రజలు ఆదరించాలని సూచించారు. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సి ఉంద న్నారు. ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా? అంటూ మండిపడ్డారు. జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రాలేదన్నారు. కానీ పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డు లు ఇస్తున్నారని, జై భీమ్ లాంటి సందేశాత్మక చిత్రాలకు అవా ర్డులు రాకపోవడం బాధాకరమని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తుందని చెప్పారు. మానవ హక్కులను కాపాడే లాయర్ జీరో అయినప్పుడు... స్మగ్లింగ్ చేసే నటుడు హీరో ఎలా అవుతాడని ప్రశ్నించారు. సినిమాలో స్మ గ్లర్ హీరో అని, కానీ స్మగ్లింగు కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతాడన్నారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయ న్నారు. అల్లు అర్జున్ పై కొందరు కావాలని రాజకీయం చేస్తున్నారని, బీఆర్ ఎస్ నాయకులు తెలంగాణ





ముసుగులో ఆయన ఇంటిపై రాళ్లు వేయడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రాణాలు తీసేప్రయ త్నాలను మానుకోవాలని హితవు పలికారు. అల్లు అర్జున్ సినిమా హాల్ కు వెళ్లినప్పుడు జరిగిన తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, ఆ సంఘటనపై చర్యలు తీసుకుంటే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గగ్గోలు పెట్టడమేంటని విమర్శించారు. సెంటిమెంట్ వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరోలా వ్యవహరిస్తున్నా రన్నారు. బాధిత కుటుం బాలకు తప్పకుండా అండగా ఉంటామని మంత్రి వెల్లడించారు. తొక్కిసలాటకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారని, సమాజానికి, బిడ్డలకు నష్టం జరుగకుండా సపోర్ట్ చేయాలన్నారు. అల్లు అర్జున్ పై తమకు ఎలాంటి కోపం లేదని, కోర్టు నిబంధనల మేరకు ఒక రోజు జైలుకు పోయి వచ్చాడే తప్ప ఎలాంటి నష్టం జరగలేదన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క అన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**మంత్రి కొండా సురేఖ**



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో జిడబ్ల్యూఎంసి, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే పనులు, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అభివృద్ధి పనుల పురోగతిని వరంగల్, హనుమ కొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓలు అనూజ్ అగర్వాల్ లావణ్య, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈలు శ్రీనివాస్, భీమ్రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమీప అటవీప్రాంతంలో
# పెద్దపులి సంచారం

**లవ్వాలలో పులి కదలికలు గుర్తించిన స్థానిక ఆదివాసీలు**

**పులి పాదముద్రలు గుర్తించిన అటవీ శాఖ అధికారులు**

తాడ్వాయి డిసెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లవ్వాలా కొడిశాల,లింగాల, మేడారం సరిహద్దు అటవీ ప్రాంతంలో రెండు రోజులుగా పులి సంచారం ఉందని అటవీశాఖ అధికారి కోట సత్తయ్య బేస్ క్యాంపస్ ఆధ్వర్యంలో అడవులలో తిరుగుతూ పులి పాదముద్రలను గుర్తించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి భయాందోళనకు గురికా వద్దని పశువు కాపర్లు,వ్యవసాయ పనులు చేసుకునే రైతులు అడవుల్లోకి వెళ్ళద్దని సూచించారు.పులి ఆనవాళ్లు సోమవారం గుర్తించారు.లవ్వాలా, కొడిశాల, మేడారం సరిహద్దు గ్రామాలలోని మండల ప్రజలను అప్రమత్తం చేశారు.గత పది రోజుల నుంచి భద్రాద్రి కొత్తగూడెం మీదుగా సరిహద్దు ప్రాంతమైన దామెరతోగు కరకగూడెం,మీదుగా తాడ్వాయి అడవుల్లోకి ప్రవేశించిందని పులికి ఎలాంటి హాని చేయకూడదని ఆయన ప్రజలకు సూచించారు. కనబడినట్లయితే స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.









## మద్దతు ధరకంటే అత్యధిక ధర పలికిన కందులు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోనివ్యవసాయ మార్కెట్ యార్డులోకి ఈ సంవత్సరంలో సోమవారం మొట్టమొదటిసారిగా కందులు వచ్చిన సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి కందుల వేలం పాటను ప్రారంభిం చారు. కందులకు మార్కెట్ మద్దతు ధర 7550 రూపాయలు ఉండగా అత్యధికంగా రు. 8711లు ధర పలకడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి, మారపాక వసంత్,ఎండి అయోషాభేగం, వెజ్మాల రాంరెడ్డి, గోలి శ్రీనివాస్,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండ లాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, రైతులు,ట్రేడర్స్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కమిటీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జిగా దబ్బేట యాలాద్రి

పర్వతగిరి (డిసెంబర్ 24 )సూర్యా న్యూస్ : సోమవారం మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏర్పాటుచేసిన లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జిల్లా కమిటీ నియామకం జరిగింది ఈ కమిటీలు వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జిగా దబ్బేట ఏలాద్రి (పర్వతగిరి మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు) జిల్లా అధ్యక్షులు తాళ్ల సునీల్ నియమించారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు వేలాద్రి తెలిపారు



# ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**రైతులకు ఘన సన్మానం**

**ఆకట్టుకున్న ఆదర్శ అగ్రి ఎక్స్ పో**

కాటారం, డిసెంబర్ 23, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని రైతులను సాదరంగా స్వాగతించి అన్నదాతల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ రైతుల పట్ల సమాజంలో గౌరవం నింపేలా వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. రైతులతో విద్యా ర్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే విధానం, ఎదుర్కొనే సమస్యలు, రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆలోచింపజేశాయి. విద్యార్థులే రైతులుగా మారి పంట సాగు మొదలు నుంచి మార్కెట్ కు పంటను తీసుకెళ్లే వరకు అన్నదాతలు పడే కష్టాన్ని కన్నులకు కట్టినట్లు చూపిస్తూ పంట ఉత్పత్తులు, కూరగాయలు, మార్కెట్లో విక్రయించే పద్ధతులపై విద్యార్థులు ప్రత్యేక వ్యవసాయ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్ పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక పనిముట్లు, వినూత్న పంటల సాగు, అధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో ఇంటిగ్రేషన్ ను వివరిస్తూ ప్రదర్శించారు. రైతుల జీవితాన్ని, పండించిన పంటల మహత్యాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకని, అన్నం పెట్టే రైతన్నలను గౌరవించి ప్రోత్సహించేందుకే రైతులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృషిత, రైతులు కొట్టే శ్రీహరి, శేఖర్, జనార్ధన్,చీమల మల్లయ్య, వెంకట్రాజం, తోట బాపు, డోంగరి రాజయ్య, గట్టయ్య, లక్ష్మణ్, , పల్నాటి రాజయ్య, మాచర్ల రాజయ్య, జక్కు వెంకటస్వామి, రమాదేవి, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి , డిసెంబర్ 23 ,,మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శా ఖల జిల్లా అధికారు లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.( పావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సి పి ఓ సత్యనారాయణ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహిం చినప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,డియార్వో విజయలక్ష్మి,వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,ఉమరాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజలసమస్యల పైన వచ్చినఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తందరఖాస్తులు 163 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూభూ సంబంధిత సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యవసాయ, మార్కెటింగ్,బ్యాంక్ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయి.వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేస్తూ పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీకాంత్,వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసివో నీరజ, డీపీఓ కల్పన ఐడిఎమ్ రాజు,జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### కలెక్టరేట్ పరిసరాలు, ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, డిసెంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా నివేదిక ఆధారంగా మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు నిదానంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీలచే ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో దరఖాస్తు చేసుకున్న సమస్యలను పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,మేజర్ న్యూస్( సూర్య ): ప్రజావాణి లో దరఖాస్తూ చేసుకున్న వివిధ సమస్యలను త్వరత గతిన పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ విధంగా దరఖాస్తు చేశారు.డోర్నకల్ మండలం ములకలపల్లికి చెందిన సిహెచ్ ఆంజనేయులు,తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించగలరని దరఖాస్తు చేసుకున్నారు. మరిపెడ మండలం, అబ్బాయిపాలెం, దారావత్ తండాకు కు చెందిన ధరావత్ డేవిడ్రాజు, తల్లిదండ్రులు తమ కొడుకుకు దివ్యాంగుల సర్టిఫికెట్ కోసం స్లాట్ బుక్ చేయుటకు సమస్య ఉందని పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం, మొహమ్మద్ పట్నం, చంద్రు తండ కు చెందిన వాంకుడోత్ సూర్య , ఇనుగుర్తి ఈస్టులో జారీచేసిన అటవీ హక్కుల పత్రములో విస్తీర్ణము, కంపార్ట్మెంట్ నెంబర్ తప్పు పడినందున సరి చేయగలరని తన భూమిలో బావి నిర్మించుకొనుటకు అనుమతి మంజూరు చేయగలరని దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ మండలం, అమనగల్ కు చెందిన ఇస్లావత్ సుధీర్ పాల్, తనకు పెన్షన్ మంజూరు చేయగలరనీ దరఖాస్తు చేశారు, ఇలా వివిధ శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఈరోజు (117) దరఖాస్తులు



వచ్చాయని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఈవో రవీందర్ రెడ్డి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడిల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిపిఓ హరిప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సైదా నాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని విభాగాల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వినియోగ విద్యపై అవగాహన పొందాలి



## గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ లో వినియోగదారుల సదస్సు

### స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ఏర్పాటు



నెక్కొండ డిసెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వినియోగ విద్య పై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా వినియోగ సమాచార కేంద్రం (డిసిఐసి) అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని గౌతమీ విద్యానికేతన్ హైస్కూల్ లో సోమవారం జాతీయ విని యోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు.డిజిటల్ విధానము- వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయ పాలన అనే అంశంపై డిసిఐసి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపల్ అనంతుల కల్పన , విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగంలతో కలిసి ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపల్ అనంతుల కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశానికి కన్జ్యూమర్స్ ఫోరం ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులైతే వారి తల్లిదండ్రులు సమాజం లోని ఇరుగుపొరుగు వారిని కూడా చైతన్య పరచడం సులభమన్నారు. ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్యాకింగ్ కవర్లు చూసి మోసపోవద్దని, వస్తువుల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు సమయంలో విధిగా రశీదు పొందాలన్నారు. వస్తువుల సేవలు నాణ్యత విషయంలో నష్టపోయిన సందర్భంలో రసీదు ఆధారంగా పరిహారం పొందడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



### ఇంటి స్థలాలు ఇచ్చిన వాటిలో

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించలి

### తాహసిల్దార్ కు వినతి పత్రం

తాడ్వాయి డిసెంబర్ 23మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కటాపూర్ గ్రామంలో సర్వే నంబరు 147 భూమిలో జూన్ 2023 నాడు సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం 109 మందికి పట్టాలు ఇచ్చింది, కాని స్థలాలు చూపించలేదు,పట్టాలు ఇచ్చిన వాటిలో స్థలాలు చూపించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ తాడ్వాయి మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి, సిఐటియు జిల్లా అధ్యక్షులు చిట్టినేని శ్రీను అధ్యక్షతన తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, పొదల చిట్టిబాబు మాట్లాడుతూ పట్టాలు ఇచ్చి సంవత్సరం నర గడిచిపోయిన కూడా ప్రభుత్వం స్థలాన్ని గుర్తించి ఇవ్వలేదని మండిపడ్డారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జెండా పాతి పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు పంచి ఇస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాటాపూర్ శాఖ కార్యదర్శి కాటా నర్సింగరావు, సహాయ కార్యదర్శి ఎర్రోజు సత్యనారాయణ, సభ్యులు అటిక మల్లికార్జున్,బొప్పారం బాబురావు,పల్నాటి కృష్ణ, పల్నాటి మహేష్, పయ్యావుల స్వాతి, మడిపల్లి స్వప్న,పల్నాటి వెంకన్న, దేశోదు శారద, మూరుకుంట్ల లక్ష్మి,అధిక శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో క్రిస్మస్ సంబరాలు



గణపురం డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: గణపురం సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ బల్గూరి సంపత్ రావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించి గీతాలను ఆలపించారు. అనంతరం బాణాసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ సీయోను మినిస్ట్రీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.



## బూత్ కమిటీలతోనే బిజెపి పార్టీ పటిష్టం

చిట్యాల, డిసెంబర్ 23 మేజర్ న్యూస్: గ్రామ స్థాయిలో బూత్ కమిటీల ద్వారానే పార్టీని పటిష్టం చేస్తామని మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నూ ఆ ఆ మండలంలోని నవాబుపేట, చింతకుంట రామాయపల్లి, కైలాపూర్ గ్రామాల్లో బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బుర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సారాధ్యంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బిల్ల సత్యనారాయణ రెడ్డి, రాయిని శ్రీనివాస్, మందల రాఘవరెడ్డి, మాదారపు రాజు, కత్తుల ఐలయ్య, చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




జఫర్ గడ్, డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం మండలంలోని హిమ్మత్ నగర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరో మహాసభల గోడపత్రికలను జనగామ జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయపకాష్ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్థ శతాబ్దం పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటోందని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర మహాసభలు నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29,30 తేదీలలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరుగనున్నాయని తెలిపారు... మహాసభలు మూడు రోజుల పాటు ఈ సభలకు రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. దేశం లోని ప్రతిష్టాత్మక వక్తలు హాజరు కానున్నారని చెప్పారు. మొదటి రోజు వేలాది మంది ఉపాధ్యాయులతో నల్గొండ పట్టణ పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, రెండో రోజు ప్రతినిధుల సభ,వివిధ వక్తల ఆలోచనాత్మక ప్రసంగాలు ఉంటా యన్నారు.. మూడో రోజు ప్రతినిధుల సభ చర్చ లు అనంతరం 2024 -2027 సంవత్స రాలకు గాను రాష్ట్ర కమిటీ ఎన్నికలు జరుగుతాయని వివ రించారు. ఈ మహాసభ లకు ఉపాధ్యాయులు.. విద్యాభి మాను లు... ప్రభుత్వ విద్యారంగ శ్రేయోభి లాషులు.ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జయప్రకాశ్ పిలుపుని చ్చా రు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూ టీఎఫ్ జఫర్ గఢ్ మండల శాఖ అ ధ్యక్షుడు భూక్యా వంశీకృష్ణ, ఉపాధ్యా యులు జితేందర్, కవిత,వనజాత తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న మోడీ ప్రభుత్వం

**రైతు వ్యతిరేఖ నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు కుట్ర**

**పంటల మద్దతు ధర, రైతాంగ హక్కులకై జరిగే ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి**

**ఎస్ కే యం ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో నూతన పాలసీ పత్రాల దగ్ధం - భారీ నిరసన**




గీసుగొండ డిసెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు,సోమిడి శ్రీనివాస్ ,రాచర్ల బాలరాజు, చిర్ర సూరి అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన నిరసన కార్యక్రమంలో పెద్దారపు రమేష్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశమని తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చావు తప్పి కళ్ళు లొట్టబోయిన రీతిన ప్రజలు తీర్పునిచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోకపోగా మరింత పదును పెట్టి దేశ వ్యవసాయాన్ని, రైతులను సంక్షోభంలోకి నెట్టే విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్నదని కనీస మద్దతు ధర చట్టానికి హామీ ఇచ్చి నేటికీ అమలుకు పూనుకోకపోవడం సిగ్గుచేటని ఈ తరుణంలో గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమం ప్రారంభమైందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎస్కేయం జాతీయ నాయకుడు జగత్ సింగ్ దలైవాల 28 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకి స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలని లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, పంజాబీ సరిహద్దుల్లో రైతుల పోరాటంపై అనిచివేతను ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, సుధమల్ల భాస్కర్,వల్లందాస్ కుమార్,కొత్తూరి ఇంద్రసేన, ఐతం నాగేష్, సింగతి మల్లికార్జున్, ఓదెల రాజన్న, మైదం పాణి ,బండి కుమార్, ఎండి బషీర్, ఆరూరి కుమార్, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, బొల్లు ఎల్లయ్య,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**

**-ఘనంగా మాజీ ప్రధాని నరసింహారావు వర్ధంతి వేడుకలు**



రాయపర్తి, డిసెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): దేశొా గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను ఘనంగా సందర్భంగా ఆయన చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి, తెలంగాణ ఖ్యాతిని ఖండాం తరాలకు చాటిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని అన్నారు.దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు,మహనీయునీ ఆశయ సాధన దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుదని తెలిపారు,బహుముఖ ప్రజ్ఞాశాలి,దేశ సంస్క రణ రూపశిల్పి, అని పివి నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియా డారు.కాంగ్రెస్ నాయకుడిగా తెలంగాణ బిడ్డగా,అద్భుతమైన భారతదేశాన్ని ఆవిష్కరించానే సంకల్పంతో,ఆనాటి అస్తవ్యస్త రాజకీయాలను సుస్థిరపరిచి, నూతన పరిపాలన భాష్యాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర బిడ్డ,దేశం గర్వించదగ్గ నాయకుడు పీవీ నరసింహారావు అని,పివి తెలంగాణ కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.ప్రపంచంలో ఒక శక్తిగా భారతదేశాన్ని గొప్ప నాయకుడని,మహనీయుని ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,రాయపర్తి పట్టణ అధ్యక్షులు ₹మచ్చ రమేష్,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్,సోషల్ మీడియా కాంగ్రెస్ ఆర్డినేటర్ ఉబ్బని నవీన్,ఓరుగంటి వెంకన్న,ప్రవీందర్ రావు,దేదావత్ రామ నాయక్,మల్యాల నరాసిొహ మూర్తి,రఫి,గజ్జి సారాగం,కృష్ణామూర్తి,చెగోొడ ప్రశాంత్,దేవేొదర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ వ్యవసాయ దినోత్సవ వేడుకలు

రాయపర్తి, డిసెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): దేశానికి అన్నం పెట్టేది రైతు అని,రైతు లేనిదే రాజ్యం లేదని రిలయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట అధ్యక్షుడు బిల్లా సుభాష్ రెడ్డి అన్నారు. జాతీయ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ దినోత్సవం వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు కొమురవెల్లి లింగమూర్తి,గారే నరసయ్య,ఎండి నయీామ్,ప్రభాకర్,సునీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాం చందర్ రావు



టేకుమట్ల డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయాలని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాం చందర్ రావు అన్నారు.సోమవారం టేకుమట్ల మండలంలో అంకుశ పూర్ గ్రామంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాం చందర్ రావు ఆధ్వర్యంలో బూత్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం రాం చందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి సంక్షేమ పథకాల్లో నరేంద్ర మోడీ పథకాలే ఎక్కువగా ఉన్నాయని ప్రజలకు చేరవేయాలని నరేంద్ర మోడీ పాలన సంతృప్తిగా ఉందని 2027లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంకుషాపూర్ గ్రామంలో కార్యకర్తలు అందరూ ఒక్కతాటిపై ఉండి సర్పంచి,ఎంపీటీసీ లను భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని ఆయన తెలిపారు. అంకుషాపూర్ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడిగా సాద సుదర్శన్,ఉపాధ్యక్షుడు పోతనవేణి స్వామి, ప్రధాన కార్యదర్శిగా దానవేణి చిన్న కుమార్,కార్యదర్శిగా చిలుక ప్రణీత్, కోశాధికారి రమేష్ సోషల్ మీడియా బూత్ అధ్యక్షుడు అబ్బేంగుల హరీష్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ నామసాని రమేష్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు మహేందర్ నాయకులు చిలక రమేష్ మంద వెంకటేష్ అబ్బేంగుల రమేష్ సాద రాజేందర్ ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అనుబంధ సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



## కొనసాగుతున్న 'సమగ్ర శిక్షా' ఉద్యోగుల సమ్మె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 23 మేజర్ న్యూస్: ఉద్యోగాలను క్రమబద్ధీక రించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుంది. సమగ్ర శిక్ష ఉద్యోగుల బాధలు, ఎదుర్కొనే ఇబ్బందులు, వాటి పట్ల ప్రభుత్వం తీసుకునే చర్యల గురించి ఉద్యోగి రజిత ఎరుక (సోది) చెప్పగా, మిగతా ఉద్యోగులు ఎరుక అడుగుతూ నిరసన తెలిపారు. అనంతరం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో ధర్నా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల



వేణు, ఎస్ ఓ సుమలత, శైలజ, మహేశ్వరి, ఈశ్వరి సంఘం భాద్యులు కంకల రాజయ్య, సత్యనారాయణ, నరేష్, కనకలక్ష్మి, రజిత, శ్రీనివాస్, నిర్మల, మహేందర్, శ్రీలత, వరప్రసాద్, రమేష్, వసంత, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## భారతరత్న పీవీకి జిల్లా లీగల్ సెల్ నివాళి

వరంగల్ లీగల్ డిసెంబర్23:మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ప్రధాని, భారతరత్న పివి నరసింహారావుకు హనుమకొండ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ బిడ్డ, బహు భాషాకోవిదుడు సరళీకృత ఆర్థిక విధానాలతో సంస్కరణలకు బీజం వేసి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చిన దార్శనికుడని దేశానికి పివి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తొగరు జగన్మోహనరెడ్డి, హనుమకొండ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు తోట రాజ్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్, కన్వీనర్ కందుకూరి రజినీకాంత్,వైనాల వినోద్ కుమార్, లావుడియా రాజు నాయక్, మంద విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

కాటారం ,డిసెంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహాదేవపూర్, కాటారం మండలాల్లో పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మహాదేవపూర్ అయ్యప్ప దేవాలయంలో జరిగే మహా పడిపూజకు హాజరై మధ్యాహ్నం 12 గంటలకు కాటారం లోని బి ఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వివరించారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న డైరెక్టర్ కరుణాకర్ రాజ్. ప్రిన్సిపాల్ నాగరాజు

పరకాల రూరల్ డిసెంబర్ 23 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో స్కూల్ డైరెక్టర్ కర్ణాకర్ రాజ్. ప్రిన్సిపాల్ నాగ





రాజు. స్కూల్ ఇన్చార్జి గీత ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేషధారణలో పాఠశాల చిన్నారులను అలంకరించి ఆట పాటలతో నృత్యాలతో అందరినీ ఆకట్టు కునే విధంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని క్రిస్టమస్



సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు కులమత బేధాలు లేకుండా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఇతరులకు సహాయం చేసే విధంగా మనమంతా కలిసికట్టుగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు క్రిస్మస్ పండుగ చరిత్ర తెలిసే విధంగా స్కూల్ ప్రాంగణంలో స్టేజి వేసి అలంకరించి విద్యార్థులకు చరిత్ర వివరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## బాధితులకు న్యాయం చేయాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 మేజర్ న్యూస్: వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 16 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు ఓపిగ్గా విని, సంబధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పి పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి బొంపెల్లి దేవేందర్ రావు పరామర్శ



పర్వతగిరి (డిసెంబర్ 24 )సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం లోని దౌలత్ నగర్ గ్రామనికి చెందిన ఆడెపు కుమారస్వామి తల్లి లక్ష్మి మృతి చెందినారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి వరంగల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల ఐలయ్యా జిల్లా కాప్టెన్ సభ్యులు ఎండి సర్వర్ దొనికే కొమురయ్య ఆడెపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# అన్ని రంగాల్లో బీసీల వాటా బీసీ లకే ఇవ్వాలి

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి



రాయపర్తి, డిసెంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య):అన్ని రంగాలలో బీసీ ల వాటా బీసీ లకే ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని బస్ స్టాండ్ ఆవరణలో మండల మహాసభ సన్నాహక సమావేశం బస్టాండ్ కాంప్లెక్స్ లో గజవెల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడ్డ బీసీ కులాలను ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో తమ వాటా సాధించుకునే దిశగా చైతన్య పరచే బాధ్యతను బీసీ హక్కుల సాధన సమితి తీసుకుంటుందని అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి బలమైన నిర్మాణ సంఘంగా అవతరించి, ఉత్పత్తి శక్తులైన బీసీలను రాజ్యాధికారం వైపు నడిపిస్తుందని అన్నారు. సకల రంగాల్లో తమ వాట సాధించుకోవాలంటే మోడీ నాయకత్వాన ఉన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే దేశంలో కులగణన జనగణన చేయాలని అన్నారు. కుల గణన జనగణన లెక్కల ప్రకారం ఎవరి వాటా వారికి ఇవ్వాలని అన్నారు.బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంటు, స్థానాలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు తమ కమిటీలలో బీసీలకు వారి నిష్పత్తి ప్రకారం స్థానం కల్పించాలన్నారు.సామాజిక న్యాయం గురించి మాట్లాడే ప్రతీ రాజకీయ పార్టీ మొదటి తమ కమిటీలలో సామాజిక వర్గం పొందిక పాటించాలన్నారు.హిందూ మతానికి బ్రాండ్ అంబాసిడర్ గా చెప్పుకుంటున్న బిజెపి, మోడీ ప్రభుత్వం హిందూ మతంలోని బీసీ కులాలను ఎందుకు లెక్కించడం లేదని ప్రశ్నించారు, ఆరు శాతం ఉన్న అగ్రకులాలలోని వారికి ఏ ప్రాతిపదికన 10% రిజర్వేషన్లను 103వ రాజ్యాంగ సవరణ చేసి ఇచ్చారని ప్రశ్నించారు.బీసిలకు రిజర్వేషన్లు అనేసరికి 50 శాతం పరిమితిని గుర్తుచేసే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన సామాజిక సమానత్వంగా పరిగణించిందో అర్థం కావడం లేదన్నారు, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పెంచడం వలన 50% రిజర్వేషన్ల పరిమితిని దాటలేదా అనీ ప్రశ్నించారు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్రకులాలపై ఉన్న ప్రేమ హిందూమతంలోని బీసీ కులాలపై బిజెపికి గాని మోడీకి గాని లేదనడానికి బీసీ కులజనగణన చేయకపోవడం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లు ఇవ్వడమే నిదర్శనం అన్నారు కేవలం బీసీలను ఓట్లేసే వారిగా మాత్రమే బిజెపి చూస్తుందని వారికి మాత్రం సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వారి వాటా వారికి ఇవ్వడానికి బిజెపి మోడీ ప్రభుత్వం అంగీకరించటం లేదని అన్నారు.దళితులకు బీసీలకు ఇంకా పక్కాగృహాలు, అందరికీ విద్య, వైద్యం, అందని ద్రాక్ష లాగే ఉందన్నారు ,బీజెపీతో సహా అగ్రకుల పార్టీల రాజకీయ విధానాన్ని సమాజంలోని బీసీలందరూ గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో బీసీ హక్కుల సాధన సమితి అన్ని నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలలో నిర్మాణం చేస్తుందన్నారు . డిసెంబర్ 25న మనుస్మృతిని దగ్ధం చేస్తామన్నారు, రాజ్యాంగం పరిరక్షణకు బీసీ కులాలను ఐక్యం చేసి తమ ఓట్లు తామే వేసుకొని రాజ్యాధికారంలోకి వస్తే తప్ప రాజ్యాంగం ప్రసాదించిన సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమాన న్యాయాన్ని పొందలేరని పేర్కొన్నారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పనాస ప్రసాద్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన సమితి విస్తృతంగా కార్యక్రమాలు చేపబడుతుందని బీసీలలోనే కార్మికులు, అసంఘటిత కార్మికులు,భవన్ నిర్మాణ కార్మికులు, రైతులు, కూలీలు, నిరుద్యోగులు ఉన్నారన్నారు,అందులో భాగంగానే డిసెంబర్ 25 తేదీన నిచ్చెన మెట్ల వ్యవస్థను నిర్మించి బీసీలను దళితులను గుడికి బడికి దూరం చేసిన మనస్మృతిని దగ్ధం చేసే కార్యక్రమాన్ని తీసుకున్న కార్యక్రమంలో బీసీలు అధికసంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.ఈ సమావేశంలో కాసుల శ్రీధర్,కె భాస్కర్, పాము మనోహర్,గోనె అఖిల్ ,ఆకారపు దేవేంద్రాచారి,మేడి శ్రీనివాస్,రవి,శ్రీను,మహేష్,కొంతకాలం రజిత తదితరులు పాల్గొన్నారు.



## చెల్పూర్ వర్తక సంఘం అధ్యక్షులుగా పుట్టపాక కిరణ్

గణపురం రూరల్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని చెల్పూర్ శ్రీ శ్రీనివాస వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో పుట్టపాక కిరణ్ (డిష్)29 ఓట్ల మెజారిటీతో సోమవారం గెలుపొందారు. ఉదయం 10 గంటలకు మొదలైన ఓటింగ్ మధ్యాహ్నం 2 గంటలకు ముగిసింది ప్రత్యర్థి అభ్యర్థి వీరవేని శ్రీనివాస్ కి 89 ఓట్లు పోలవ్వగ పుట్టపాక కిరణ్ కు 118 ఓట్లు రావడంతో కిరణ్ గెలుపొందినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన వర్తక సంఘం అధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

# శ్రీ మహా కాలభైరవ స్వామి అనుగ్రహంతో ప్రజలు వర్ధిల్లాలి

### శ్రీ రామకృష్ణ అఘోరస్వామి

### ఇల్లందలో 108 హోమగుండాలతోని 108 జంటలు

### మహాచండి యజ్ఞం,కాలభైరవ యజ్ఞం

వర్ధన్నపేట.డిసెంబర్,23(మేజర్ న్యూస్ సూర్య): శ్రీ మహా కాలభైరవ స్వామి అనుగ్రహంతో ప్రజలు వర్ధిల్లాలని శ్రీ రామకృష్ణ అఘోరస్వామి ఆకాంక్షించారు. సోమవారం కాశి క్షేత్రం తర్వాత దక్షిణ భారతదేశంలో



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్వయంభు కొలువైన శ్రీ మహా కాలభైరవ స్వామి జయంతి సందర్భంగా 108



హోమగుండాలతోని 108 జంటలు పాల్గొని మహాచండి యజ్ఞం, కాలభైరవ యజ్ఞంలను రంగ రంగ వైభవంగా శ్రీ రామకృష్ణ అఘోర స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమాల అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పాల్గొని వారి యొక్క సంకల్పాలను స్వామివారికి చెప్పుకొని నెరవేర్చు కొని వారి యొక్క ఆయురారోగ్యాలతో ధన,కనక వస్తు ,రూపేనా శ్రీ మహా కాలభైరవ స్వామి అనుగ్రహం వల్ల పాడిపంట ,గొడ్డు, గోదా, శిశు సల్లంగా ఉండాలని ఎల్లవేళలా నిత్యము తను ప్రార్ధిస్తున్నట్టు శ్రీ రామకృష్ణ అఘోరస్వామితెలిపారు.

## విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలి

### జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మదార్ గౌడ్



కొత్తగూడ డిసెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మదార్ గౌడ్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మదార్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా కళాశాల అధ్యాపకుల టీచింగ్ డైరీలు, విద్యార్థుల హాజరు పట్టికలు ,అడ్మిషన్ రిజిస్టర్, లను తనిఖీ చేసిన అనంతరం విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను స్టడీ సిలబస్ గూర్చి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సమయం చాలా తక్కువ ఉందని సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి బాగా చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు అనంతరం కళాశాలలో అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను చదివించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కీచక గురువుకు దేహశుద్ధి

### -ఉన్నతధికారులకు పిర్యాదు

### -ఉపాధ్యాయుని సస్పెన్షన్



కురవి డిసెంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య ):కీచక గురువుకు దేహశుద్ధి చేసిన ఘటన సీరోలు మండలం సక్రామ్ నాయక్ తండా పాఠశాలలో సోమవారం చోటుచేసుకుంది. అన్నీ తానై విద్యా బుద్దులు నేర్పాల్సిన గురువే విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అశ్లీల చిత్రాలను చూపించి కాటేయడానికి ప్రయత్నించాడు. వింతగా ప్రవర్తిస్తుండడం చూసి విద్యార్థులు భయందోనలకు గురై తల్లితండ్రులుకు చెప్పడం తో వారు ఆగ్రహం వ్యక్తం చేసి దేహ శుద్ధి చేశారు. అనంతరం ఉన్నతాదికారులకు పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే సీరోల్ మండలం ప్రభుత్వ పాఠశాల కాంపెల్లి తండా( సక్ర%శీ% నాయక్ తండా) ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ధరం సోత్ శ్రీను విద్యార్థునిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తు అశ్లీల వీడియోలను చూపించినఉపాధ్యాయుని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ప్రాథమిక విచారణ ఆధారంగా వెంటనే సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు . ఘటనపై జిల్లా సంక్షేమ శాఖ( డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), బాల రక్షా భవన్ మహబూబాద్ వారిని ఎంక్వైరీ కమిటీ వేసి సమగ్ర విచారణకు నియమించడం జరిగిందని డి ఇ ఓ తెలిపారు.

## లయన్ చిదిరాల గీత నవీన్ కుమార్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు






తొర్రూరు డిసెంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) లయన్స్ క్లబ్ లేడీ లయన్ చిదిరాల గీతా నవీన్ కుమార్ పుట్టిన రోజు సందర్భం గా పలు ఆర్థిక సహాయంతో సకల దేవతలకు ఇష్టమైన ఈ మార్గశిర మాసంలో స్థానిక గోశాల లోని గోవులకు ఒక ట్రాక్టర్ గో గ్రాసము వితరణ చేయనైనది.2) తొర్రూరు మండల పరిధిలోని చెర్లపాలెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మైక్ సెట్ ను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమక్షంలో అందించడమైనది అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి చదువుతోపాటు ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమని అన్నారు . ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్దగా విని మంచిగా చదువుకోవాలని కొరినారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి మైక్ సెట్టును అందించినందుకు లయన్స్ క్లబ్ తొరూరు వారికి దాత గీత నవీన్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపి ఇలాంటి కార్యక్రమాలు ఇక ముందు కూడా మా పాఠశాలకు అందివ్వ గల కోరినారు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గీత నవీన్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో లయన్ దారం కుమారస్వామి లయన్ నాల్ల కృష్ణమూర్తి, లయన్ దామెర సరేష్ లేడి లయన్ తమ్మి కరుణశ్రీ గోశాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మి కోటేక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో లయన్ రేగురి వెంకన్న శ్రీదేవి ఆర్థిక సహాయంతో మురిపిరాల లోని పత్తి మిల్లులో రైతులకు మరియు డ్రైవర్లకు అన్నప్రసాద వితరణ చేయనైనది

## 58మంది జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



### -టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 58మంది జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో సోమవారం పర్యటించిన సిహెచ్ శ్రీనివాస్ జర్నలిస్ట్ లతో ఉత్సాహంగా గడిపారు. 58మంది వర్కింగ్ జర్నలిస్ట్ లు ఒకచోట కాలనీగా నివసించడానికి సిద్ధమవుతున్న ఈ.. ప్రాంతాని చూస్తే ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామీణప్రాంత జర్నలిస్ట్ ల జీవన ప్రమాణాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మన జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి తెలియంది కాదని, చక్కగా స్థలం ఉండి, కొన్ని తాత్కాలిక నిర్మాణాలు కూడా జరుపుకున్న ఈ..58మంది జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చినట్లయితే రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా ఉంటుందన్నారు.రాష్ట్రప్రభుత్వానికి కీర్తి పెంచేలా.., జర్నలిస్ట్ లకు జీవితాంతం గుర్తుంచుకనేలా ఈ..పని చేసేందుకు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులందరు ప్రయత్నం చేయాలని కోరారు.త్వరలోనే మన మహబూబాబాద్ జిల్లా వాసి, మన మాజీఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ని, రెవిన్యూ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి,మహబూబాబాద్ జర్నలిస్ట్ ల కోరికను నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేస్తామని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు.

జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనుల కోసం ఎమ్మెల్సీల నిధులు మంజురు

జర్నలిస్ట్ కాలనీ విద్యుదీకరణ పనులకోసం రూ.9లక్షలు తన నిధుల నుండి మంజూరు చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు కు, జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి పనుల కోసం రూ.5లక్షలు తన నిధుల నుండి కేటాయిస్తానని మాట ఇచ్చిన మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కు జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.మహబూబాబాద్ యంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురలీ నాయక్ లు కూడా జర్నలిస్ట్ కాలనీలో అంతర్గత అభివృద్ధి పనులకు తమ సహకారం ఉంటుందని మాట ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ..సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ.. కార్యక్రమంలో ఇంటి స్థలాలు అందుకున్న జర్నలిస్ట్ సోదరులు పాల్గొన్నారు.

# కబ్జా దారుల నుండి ప్రభుత్వ భూములను పరిరక్షించాలి



### సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా

వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య) ఖిలా వరంగల్ లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను అధికారులు కాపాడాలని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషా మియా అధ్వర్యంలో ఖిలా వరంగల్ రెవేన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ బాష్ మియా మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354 355 లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్కున్నారని అన్నారు. వారిపైన చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములను వేంటనే పరిరక్షించాలని సంబంధిత అధికారులను కోరారు. ఇట్టి భూములో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టివ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చక పోవడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందునే పేదలు తమకు ఇండ్ల స్థలాల కోసం సిపిఐ ఆద్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల పంపిణీ జరిగే వరకూ పేదలకు సిపిఐ అండగా వుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్,సంగీ ఏలేందర్ మండల సహాయ కార్యదర్శులు ఓర్సు రాజు తాళ్లపల్లి జాన్ పాల్ జిల్లా సమితి సభ్యులు యండి అక్బర్ పాషా దామెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగంలో నూతనసాంకేతికతను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి




### ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి వంగాల రవీందర్

### గర్వంగా జాతీయ రైతు దినోత్సవవేడుకలు

నెల్లికుదురు డిసెంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతనసాంకేతికతను రైతులు అలవర్చుకోవాలని ఎఫర్ట్ సంస్థ ప్రతినిధివంగాల రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఐ టి సిబిఎంఎస్ కే భద్రాచలం వారి సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర రైతు వనికరణ సంఘం రైతులు జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరంరవీందర్ డ్రమ్ సీడర్,వెదజల్లేపద్ధతిలోవరిసాగుకార్యక్రమా న్ని నిర్వహించిమాట్లాడుతూడ్రం సిడర్ కరివేద పద్ధతిలో వరిసాగు చేయడంలోనాటు వేయడం కాకుండానేరుగావరిగింజలువెదజల్లుకోవచ్చని,దీనితో ఎకరానికికేవలం 10 కేజీలవరి విత్తనం సరిపోతుందని అన్నారు. ఈ పద్ధతిలో 20 నుంచి 30 రోజులు ఆదా అవుతాయనిరైతులకు నాటు కూలీల ఖర్చులు మిగులుతాయని అన్నారు. ఈ పద్ధతిలో పెట్టుబడి తగ్గడమే కాకుండాపంట ఏపుగా పెరిగిమంచిదిగుబడినిఇస్తుందని అన్నారు. కరివేద పద్ధతిలో వరిసాగు చేపట్టినవంగాల శివయ్య వరి క్షేత్రండెమో ప్లాంట్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ రమేష్ పంట సాగు విధానంలోరైతులు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలోరైతులువంగాల సంపత్,ప్రశాంత్,గాదె కృష్ణ,చింతకుంట్ల బాలాజీ,నవీన్,చెడుపాక వెంకన్న,గాదె రామ్ చరణ్,గుండబోయిన వెంకటేశ్వర్లు,పనికిర విజేందర్,మంద శ్రీనివాస్,స్థానిక కమ్యూనిటీ ఆర్గనైజర్ రవీందర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపెల్లి యాకయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



దేవరుప్పుల డిసెంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల విధ్యావనరుల కేంద్రంలో మెసింజర్ గా పని చేస్తున్న కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మర్రిపెల్లి యాకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. సోమవారం యాకయ్య దశదిన కర్మ సందర్భంగా ఆయన భార్య వాణి, కూమారుడు,కూమార్తెలను మండల విద్యాధికారి గుంటిపల్లి కళావతి ప్రభుత్వ ఉపాధ్యాయులు మధ్యాహ్న సమయంలో పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమిష్టి ఉపాధ్యాయుల సహకారంతో ఒక లక్ష ఇరవై రెండు వేయిల రెండు వందల రూపాయలను వారికి అందజేశారు. అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు తాడూరి రమేష్ ఆధ్వర్యంలో మూప్పై ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిహెచ్ ఉపేందర్, కోలుకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు అంబటి అంజయ్య, గోలి తిరుపతిరెడ్డి, జోగు వరప్రసాద రావు, శ్రీనివాస చారి, గోవర్ధన్ రెడ్డి, వాంకుడోత్ బికోజి, మాచర్ల ప్రభాకర్, బానోతు వెంకన్న, బాల నరసయ్య, వెంకన్న, కిరణ్, ఎండి కాజా నసీరుద్దీన్, మల్లేశం, సత్య నారాయణ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు గోరంట్ల యాదగిరి, బాకీ వెంకటేశ్వర్లు, మార్గ నరసింహులు, గోలి రవీందర్ రెడ్డి, బుర్ర యాకస్వామి, జి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# యాఫీ నాయకుల పరామర్శ



శాయంపేట,డిసెంబర్ 23,(సూర్య న్యూస్ ) : శాయంపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్,ఎల్ఐసి సీఎం క్లబ్ మెంబర్ కోమటి వీరస్వామి ప్రథమ సంవత్సరిక కార్యక్రమం సోమవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి లియాఫీహౌ పరకాల శాఖ అధ్యక్షులు బూర బాబు, గౌరవ అధ్యక్షులు ఆకుల రవీందర్, డివిజన్ ఉపాధ్యక్షులు దేశిని రాజేశం గౌడ్, బ్రాంచ్ కోశాధికారి ఏ. శ్రీనివాస్, సెక్రెటరీ పింగళి దేవేందర్ రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు,హౌలియాపి 2924/2000 బ్రాంచ్ అధ్యక్షులు వేముల కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీహౌ నామాల రమేష్, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణ సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### కాళోజి గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో

### స్టడీ మెటీరియల్ పంపిణీ

### దాతల స్ఫూర్తితో చదవండి.

### జిల్లా విద్యాశాఖ అధికారిఏ, రవీందర్ రెడ్డి.





కొత్తగూడ డిసెంబర్ 23 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని పోలారం కస్తుర్బా గాంధీ (కేజీబీవీ) పాఠశాలలో 31మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను కాళోజి గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బాధ్యులు మైస శ్రీనివాస్ సారద్యంలో పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖఅధికారిమాట్లాడుతూ కాళోజి గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వెనుకబడిన గిరిజన ఏజెన్సీ కొత్తగూడ మండలంలోని కేజీబీవీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినిలకు పంపిణీ చేయడం అభినందనీయమని, విద్యార్థులు దాతల స్ఫూర్తితో ఇలాంటిఅవకాశంసద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, ఏసీజీఈ మందుల శ్రీరాములు, జి సి డి వో విజయకుమారి, గుడ్ ఫ్రెండ్స్ టీమ్ మెంబర్స్ తోడేటి వెంకన్న, మేడ వెంకటేశ్వర్లు, దేవేందర్ రెడ్డి, దేవ్ సింగ్, పూజారి తోలెం వెంకటేశ్వర్లు, రాంబాబు, ఎం ఐ ఎస్ సాగర్ తదితరు పాల్గొన్నారు.

## బిఎంఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్ కుమార్




నర్సంపేట, డిసెంబరు 23,మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ సర్కిల్ (రాష్ట్ర) ఆర్గనైజింగ్ సెక్రటరీగా వడ్లకొండ రాజు కుమార్ ఎన్నికయ్యారు.ఆదివారం హైద్రాబాద్ నారాయణగూడలో గల జాయింట్ సర్కిల్ 4 వ కాన్ఫరెన్స్ తెలంగాణ సర్కిల్ సర్దార్ పటేల్ ఆడిటోరియం కిమ్ టూ లో జరిగిన మహా సభ. అనంతరం కె ఆర్ పాల్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్ ను ఎన్నుకున్నారు. తన నియామకంతో సంఘం పట్ల మరింత భాధ్యత పెంచిందని తెలిపారు.తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులకు వడ్లకొండ రాజ్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ స్థాయి నుండి

## బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

## బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

## - బిజెపి దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు కాసాని

## సత్యనారాయణ యాదవ్



**దేవరుప్పుల డిసెంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):**బూత్ స్థాయి నుండి బిజెపి పార్టీని బలోపేతం చేపట్టి ప్రజల మధ్యలో పార్టీని నిలిపేలా పనిచేసేందుకు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు కాసాని సత్యనారాయణ యాదవ్ కోరారు. సోమవారం మండలంలోని పెద్దమడూర్, అప్పిరెడ్డిపల్లి, రామచంద్రపురం గ్రామాలలో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించి బూత్ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నికచేసి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పెద్దమడూరు గ్రామంలో కారుపోతుల అశోక్, సంగి రాజు, ఒగ్గు మల్లేష్ అప్పిరెడ్డిపల్లి గ్రామంలో భాగాల రామచంద్రపురం గ్రామంలో బిక్షపతి సంస్థాగత ఎన్నికల మండల రిటర్నింగ్ అధికారి ఓడపల్లి సోమన్న పార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ భాగాల నవీన్ రెడ్డి పెద్ద గౌని రాజు కారుపోతుల సందీప్ దినేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడితే దాడి చేస్తారా...




## సుద్దాల నాగరాజు పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## దళిత సంఘాల నాయకులు

వరంగల్ ప్రతినిధి డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య) రాజ్యాంగం ఇచ్చిన కార్మికుల హక్కుల కోసం పోరాడితే దాడి చేస్తారా అని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ చెమన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేసారు. అనంతరం దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ పడమర కోట చెందిన దళితుడు సుద్దాల నాగరాజు వ్యక్తి గతమైన పనుల నిమిత్తం వెళ్లి రాత్రి తిరిగి వస్తుండగా శంబునిపేట నుండి ఖిలా వరంగల్ వెళ్లే దారిలో పక్క ప్లాన్ తో మాటు వేసుకొని ముగ్గురు వ్యక్తులు పేస్ లకు మంకి కాప్ లు పెట్టుకొని నాగరాజు బైక్ ని వాళ్ళ బైక్ తో గుద్ది కిందపడిన తరువాత సుద్దాల నాగరాజుని ఎక్కడపడితే అక్కడ పిడుగుద్దులు గుద్దుతూ దాడి చేసారు. నాగరాజు కి స్పృహ కోల్పోయిన అతడిని స్థానికులు చూసే సరికి వదిలి వెళ్లిపోయారు. సమాజానికి మంచి చెయ్యాలని చూసే వ్యక్తి నాగరాజు ఇతనికే ఇలా జరగటం మా దళిత సంఘాలందరం ఖండిస్తున్నాం అని అన్నారు.ప్రజల కోసం మరియు కార్మికుల హక్కుల కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలు నాగరాజు చేసాడని కావాలనే ఆ వ్యక్తి పైన నిన్న రాత్రి చేసిన దాడిని దళిత సంఘాలు అన్ని ఖండిస్తున్నాం అన్నారు.ప్రజల కోసం కష్ట పడే వ్యక్తి పై ఇలా చెయ్యడం సరైంది కాదని అన్నారు.అలాగే నాగరాజు కుటుంబానికి అన్ని ప్రజా సంఘాలు, దళిత సంఘలు సపోర్ట్ గా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు మైదం రవి, దుబాకి బాబు,జన్ను ప్రభాకర్, కొమ్ముల సదానందం,రాజు, సదానందం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుబాషా కోవిదుడు పి.వి నరసింహా రావు




## బహుబాషా కోవిదుడు పి.వి నరసింహా రావు

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: భారతదేశ మాజీ ప్రధాని పివి నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్రెడ్డి అన్నారు.సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని బహు భాష కోవిదుడు పి.వి. నరసింహ రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఏం.పి. కడియం కావ్య, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు, పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్ధశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారని అన్నారు. ఏం.పి. కడియం కావ్య మాట్లాడుతూ ఆయన హయాం లోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్ధులకి రెసిడేన్సీయల్ విద్య ను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్ధిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని అన్నారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పార్టికి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్ధిక మాంద్యం లాంటి సంఘటనలు ఎదుర్కొన్న సమర్ధవంతమైన నాయకుడు పి.వి. నరసింహ రావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మతి విక్రం, విజయ్ కుమార్, బిళ్ళ రమణా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి కుమార్, గుంటి స్వప్న, టి. మేరీ, లహరి, మొహమ్మద్ జాఫర్, బి. కుమార్ యాదవ్, అన్నేశ్వరపు సురేందర్, టి. మనోహర్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, బి శ్రీధర్ యాదవ్, నాగ సోమేశ్వర్, వీసం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షీద్, మాడిశెట్టి సతీష్ , హరి సింగ్, వినయ్, మొహమ్మద్ గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హై స్కూల్ నందు పోలీస్ అవగాహన సదస్సు




### విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం
### చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దు
### - షీ టీం ఎస్ఐ సునంద
### గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు
### తెలుపవద్దు - సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని శ్రీ చైతన్య హై స్కూల్, మహబూబాబాద్ నందు
షీ టీం ,మహబూబాబాద్ టౌన్ పోలీసులు, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. పాఠశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు. మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.

ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా( టి –సేఫ్) ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు. సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.

సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ మాట్లాడుతూ –తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.



లి తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ శివ మాట్లాడుతూ విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.లి యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.
లి భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మధు సార్, అధ్యాపక సిబ్బంది, లి షీ టీం సిబ్బంది పార్వతి, రమేష్,లి మహబూబాబాద్ టౌన్ బ్లూ కోర్ట్ కానిస్టేబుల్స్ మంగీలాల్, యుగంధర్. భరోసా సపోర్ట్ పర్సన్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం కు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం సమర్పించారు. భారతరత్న గ్రహీత బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ, బిజీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు భీమదేవరపల్లిలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు హొదాలో హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద జరిగిన ధర్నాలో సెప్టెంబర్ 13 ,2023న ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంను గద్దెనెక్కించామని అయినప్పటికిని తమకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని తక్షణమే తమకు పే స్కేల్ ను వర్తింపజేసి రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### భారీ వర్షాలకు దెబ్బతిన్న కాలువలు,చెరువులకు మరమ్మతులు చేపట్టాలి
### - కార్యదర్శి గుండగాని మధుసూదన్



మరిపెడ,డిసెంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):భారీ వర్షాలకు దెబ్బతిన్న ఎస్సారెస్పీ కాలువలు చెరువులు,కుంటలు తానంచర్ల ఆయకట్టు మరమ్మతులను వెంటనే చేయించి ఎస్ఆర్ఎస్ జలాలతో నింపి యాసంగి పంటలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నీలుకుర్తి శివారులో తెగిపోయిన ఎస్ ఆర్ ఎస్ పి కాలువలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో భారీ వర్షాలకు మండలంలోని తానంచర్ల ఆయకట్టు వీరారం,విస్సంపల్లి,ఊల్లెపల్లి ఎడ్జెర్ల,గ్రామాల్లో చెరువులు కుంటలు ఎస్ ఆర్ ఎస్ పి కాలువలు వరద ఉధృతికి కొట్టక పోయినాయి నెలలు గడుస్తున్నా వాటికి గట్టి మరమ్మతులు చేయించి నీరు నిల్వ ఉండే చర్యలు చేపట్టలేదని దీంతో రైతులు యాసంగి పంటలు వేయడానికి గ్రౌండ్ వాటర్ లేక కుంటల్లో నీరు లేక వ్యవసాయం ఎలా చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని అన్నారు.వెంటనే మరమ్మతులు చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు అజ్మీర బద్రు,వెంకన్న,నెహ్రూ బోడియా,తదితరులు పాల్గొన్నారు

# గుంతలో పడి కాడెడ్లు మృతి





కురవి డిసెంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య ):తాగునీటి కై వెళ్లి నీటి గుంతలో పడి కాడెడ్లు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని కందికొండ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తొడుసు వీరన్న అనే రైతుకు చెందిన రెండు దుక్కిటెద్దులు రహదారి పనులకోసం ఉపయోగించే మట్టికోసం తీసిన భారీగుంతలలో నిల్వ ఉన్న నీటిలో పడి మరణించాయని తెలిపారు.ఎడ్ల పైనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనంసాగిస్తున్నఆపేదరైతుకుటుంబంఈవిషాదఘటనతో బోరున విలపించింది.ఎడ్ల మృతితో తమ ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ సుమారు లక్ష యాభై వేల పైచిలుకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

# రసాభాసగా మానుకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం











మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కాన్సిల్ సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీ నాయక్ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు పాల్గొన్నారుఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం త్వరగా నిర్మాణం జరిగే చర్యలు తీసుకుంటామని, చాలా కాలంగా సరిపడా నిధులు లేక పెండింగ్ లో ఉన్న వెజిటబుల్ మార్కెట్ ను త్వరగా పూర్తి చేయడానికీ అధిక నిధులు విడుదల చేపిస్తునమాని అన్నారు, అదేవిధంగా మెడికల్ కాలేజీ నిర్మాణం ఆలస్యం మై విద్యార్థులుకు సరిగా వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని అన్ని దాని త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అన్ని భరోసా ఇచ్చారు.మహబూబాబాద్ ఓ ఆర్ ఆర్ గురించి కూడా ప్రభుత్వం తో చేర్చించంఅన్ని అది కూడా త్వరలోనే ప్రారంభించేలా బాధ్యత తీసుకుంటానని అన్నారు.ఇంద్రిమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ పార్టీ లకు ఆదితంగా నిజమైన లబ్ది దారులకు అందేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ శాసనమండలిలో పలు అంశాలపై మాట్లాడి మానుకోట అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరానని తెలిపారు మున్సిపాలిటీ పరిధిలో 45% కాలనీలు కొత్తగా ఏర్పడ్డాయని ఈ కాలనీలో కరెంటు లేదు త్రాగునీరు లేదు ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నదని ఇంటి నెంబర్లు లేని ఇల్లలకు కరెంటు ఇవ్వలేదు మానుకోట సిటీ ఎక్కువ గా కాలనీలో ఉన్నాయి ఈ కాలనీలో అతి బీదవారు ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల ఊసలేదని గ్రానేజీలు సైడ్ కాలువలు రోడ్లపై చెత్త కుప్పలు, కూరగాయల మార్కెట్ పూర్తయిందని కానీ కూరగాయలు బండ్లు వారు మార్కెట్ వెళ్ళమంటే వెళ్లలేదని మానుకోట గుండెకాయ లాంటి నడి సెంటర్లో ఈ కూరగాయల మార్కెట్ ఉందని గాంధీ పార్క్ ఖాళీ చేసి కూరగాయలు వారిని చికెన్ మటన్ షాపులో వారిని పూల దుకాణం పలు దుకాణాలు కొత్త మార్కెట్ కు ఏర్పాటు చేసి మార్కెట్ కు వెళితే గాంధీ పార్క్ కూడా చాలా సుందరంగా తీర్చిదిద్దాలని సమావేశాలకు సభలకునిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయానికి భద్రత లేదని మిగతా ఆఫీస్ ల పరిస్థితి ఏమిటి అని కబ్జాకు గురవుతున్న భూములపై మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఒక ఎమ్మెల్సీ అధికార పార్టీ ఎమ్మెల్యే వస్తే జిల్లా అధికారులు రారా అని ప్రశ్నించారు నెహ్రూ సెంటర్ నుండి మంగల్ కాలనీకి వేసే రోడ్డును త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరినారు సిపిఐ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కక్షపూరిత చర్యల వల్ల మూడు కోట్ల జంక్షన్ అభివృద్ధి పనులు అటుకేక్కాయని నిధులు లేకుండానే పత్తిపాక రోడ్డును ఎలా వేస్తారని ప్రశ్నించారు. వీధులకు వెళ్లలేని పరిస్థితుల్లో రోడ్లు ఉన్నాయని ఇల్లు పీకి పందిరి వేశారని మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్ లపై ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూముల్లో ఇంటి నెంబర్లను ఆపివేసి సి డి ఎం ఎ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చైర్మన్ కమిషనర్లను కోరిన నారు రైల్వే మూడో ట్రాక్ ఆకస్మికంగా జరుగుతున్నందున 50 లక్షల విధులు కేటాయించి సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారుసీసీ రోడ్లు సిసి డ్రైనేజీలు తదితర అంశాలనుఎమ్మెల్యే ఎమ్మెల్సీ చైర్మన్ కు దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని అజయ్ సారథి రెడ్డి కోరినారు ఈ అంశాలపై చైర్మన్ ఎమ్మెల్సీతో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి వాగ్వివాదం చేశారు.36 వ వార్డు కౌన్సిలర్ నీరజ ధర్మన్న అడ్వకేట్ కాలనీ జియో సెల్ టవర్ మళ్లీ రెన్యువల్ చేయొద్దని తీర్మానం చేయించిని సిపిఐ కౌన్సిలర్ఈ సమావేశంలోమున్సిపల్ చైర్పర్సన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ మార్నిని వెంకన్న ,ఫ్లోర్ లీడర్లు,వార్డ్ కౌన్సిలర్స్,కోఆప్షన్ మెంబెర్స్,మున్సిపల్ డి ఈ ,ఈవివిధ శాఖ అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు..

# ప్రసూతి ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచఓ అప్పయ్య





హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో లోని టి-హబ్, బ్లడ్ బ్యాంక్, ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తనిఖీ చేశారు. టి-హబ్ కు వస్తున్న శాంపిల్స్, పరీక్షల నిర్వహణ, రిపోర్టులను ఆయన పరిశీలించారు. రేడియాలజీ, పథాలజీ ల్యాబ్ లను పరికరములను పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ లో ప్రతి రోజు సేకరిస్తున్న, పేషెంట్ లకు అందిస్తున్న వివరాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి-హబ్ కు 34 లింకేడ్ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ప్రతి రోజు శాంపిల్స్ పంపడం జరుగుతున్నదని, 70 కి పైగా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈహెపచ్ఎస్ వెల్నెస్ సెంటర్ లో ఇటీవల డాక్టర్ లు అందుబాటులో లేక పోవడం వల్ల ఏర్పడిన ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్ అనుమతితో ఇద్దరు డాక్టర్ లను నియమించడం జరిగిందన్నారు. ఉద్యోగస్తులకు, పెన్ షనర్లకు, జర్నలిస్టు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని ఆదేశించడం జరిగిందన్నారు.

## నర్సక్కపల్లి అంబేద్కర్ కాలనీలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడెపాక రాజన్న





పరకాల రూరల్ డిసెంబర్ 23 మేజర్ న్యూస్: నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామంలో లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోడెపాక రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది, కేక్ కట్ చేసి స్వీట్లు వృద్ధులకు వితంతువులకు బెడ్ షీట్లు పంపిణి చేయడం జరిగింది. కోడెపాక రాజన్న మాట్లాడుతూ క్రైస్తవుల ఆరాధ్య దైవమైన యేసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్టమస్ గా జరుపుకుంటారు, ప్రపంచమంతా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని, క్రీస్తు పుట్టిన రోజు ఎంతో పుణ్య దినమని, మానవుని జీవితములో, సృష్టిలో, లోకంలో, దేవునిని ఆరాధించే దానికంటే ముఖ్యమైనది ఏదీ లేదు అని క్రీస్తును కొనియాడినారు.ఈ కార్యక్రమంలో గెత్సేమనే ప్రార్థన మందిరం పాస్టర్ ఐత కొర్నేలు పాస్టర్ అమ్మ కవిత సంఘం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం



**అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**నేటి హెూంశాఖ మంత్రి పదవి**

**అమిత్ షా కి అంబేద్కర్ పెట్టిన బిక్ష**

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నామని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కె ఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుంది. అంబేద్కర్ స్ఫూర్తి బాటలో నడిచే లక్షలాది మందిని అమిత్ షా అవమానించారని ధ్వజమెత్తారు. అమిత్ షా వ్యాఖ్యలతో దళిత వ్యతిరేకి అయిన భాజపా ముసుగు వీడిపోయిందన్నారు. ప్రజాస్వామ్య ఆలయంలోనే అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యం చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ పేరు ప్రస్తావించడాన్ని కూడా మేము ఎంతో గౌరవంగా భావిస్తామని, కోట్లాది మంది దళితులు, అణగారినవర్గాల ప్రజల ఆత్మగౌరవాలకు ఆయన ప్రతీక అన్నారు. భాజపా దురహంకారం, వాస్తవ ముఖచిత్రానికి అద్దం పట్టేలా ఉన్న అమిత్ షా వ్యాఖ్యలకు అండగా ప్రధాని మాట్లాడటం అంబేద్కర్ వ్యతిరేక వైఖరిని తేటతెల్లం చేసిందని పేర్కొన్నారు.



చట్టాలు, న్యాయాలు అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఉన్నాయి. బీసీలుగా చెప్పుకొనే మోదీ, అమిత్ షా కూడా అంబేద్కర్ రాజ్యాంగం వల్లే పదవులు పొందారని గుర్తుచేశారు. దేశంలో బిజెపి కులాల మధ్య మతాల మధ్య ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ విభజించి పాలించే విధానంతో బిజెపి ముందుకు సాగుతుందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం ఆదానిని నెత్తిన పెట్టుకుని అంబేద్కర్ ని నేలకేసి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో బిజెపి రాజ్యాంగంపై సానుకూలంగా చర్చ కొనసాగించకుండా దానిని అడ్డుకుంటూ రాజ్యాంగాన్ని అవమానించారన్నారు. బిజెపి స్వార్థపూరిత రాజకీయాలను ఎండగడతామన్నారు. పార్లమెంట్ నిండు సభలో అంబేద్కర్ ను అవమానించేలా అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొనే వరకు పోరాటం చేస్తాం అన్నారు. డిసెంబర్ 24న ఉదయం 10 గం లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని అనంతరం జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు



## భద్రకాళి వైన్స్ లో దొంగలు దోచుకెళ్లారు

**సుమారు 55 వేల విలువైన మద్యం సీసాలు**

**5 వేల రూపాయల నగదు అపహరణకు గురి**

**రాత్రి ఒంటిగంట సమయంలో సంఘటన**

**జి ఉపేందర్ ఎస్సై తొర్రూర్**

తొర్రూర్ డిసెంబర్23 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సెంటర్ సమీపంలో ఉన్న భద్రకాళి వైన్స్ లో ఆదివారంరాత్రి భారీ చోరి చోటు చేసుకుంది. వైన్స్ షాప్ నిర్వాహకులు వెల్లడించిన సమాచారం మేరకు చోరులు దుకాణంలోకి ప్రవేశించి సుమారు 55 వేల రూపాయల విలువైన మద్యం సీసాలను, 5 వేల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా రికార్డ్ అయిన దృశ్యశ్రవణం ఆధారంగా వైన్ షాప్ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటన స్థలంలో సోమవారం క్లూస్ టీం ను రంగంలోకి దించి ఫింగర్ ప్రింట్లు ఇతర ఆధారాలను సేకరించినట్లు, రాత్రి ఒంటిగంట సమయంలో సంఘటన జరిగినట్లుతెలిపారు. అంతేకాకుండా నిందితులను పట్టుకోవడానికి విచారణను ముమ్మరం చేసినట్లు యస్ ఐ జి ఉపేందర్ తెలిపారు.